RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 408 | 23 మంగళవారం జూన్ 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## ప్రపంచంలోనే అతిపెద్ద క్యాన్సర్ స్క్రీనింగ్ మనదే

### : హైదరాబాద్ లో కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్




క్యాన్సర్ మహమ్మారిపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర యుద్ధం ప్రకటించిందని, ఇందులో భాగంగా ప్రపంచంలోనే అతిపెద్ద స్క్రీనింగ్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ తెలిపారు. హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ రజతోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అనుప్రియ పటేల్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా 1.84 లక్షల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ల (ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు) ద్వారా 30 ఏళ్లు దాటిన వారికి ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమం కింద ఇప్పటివరకు 35 కోట్ల మందికి ఓరల్ క్యాన్సర్, 16 కోట్ల మంది మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్, 9 కోట్ల మందికి సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పూర్తి చేశామని పేర్కొన్నారు. ముందస్తుగా వ్యాధిని గుర్తిస్తే ప్రాణాలు కాపాడవచ్చని, చికిత్సా భారాన్ని తగ్గించవచ్చని ఆమె అన్నారు. క్యాన్సర్ చికిత్సకు అవసరమైన మౌలిక సదుపాయాలను భారీగా పెంచామని, 2014కు ముందు 384గా ఉన్న మెడికల్ కాలేజీల సంఖ్య ఇప్పుడు 820కి చేరిందని తెలిపారు. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పీఎంజేఏవై) కింద 62 కోట్ల మంది పేదలకు క్యాన్సర్ చికిత్సలో ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని చెప్పారు. జన్ ఔషధి కేంద్రాల ద్వారా తక్కువ ధరకే మందులు అందిస్తున్నామని గుర్తుచేశారు. నివారణ చర్యల్లో భాగంగా 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు వెల్లడించారు. స్వర్గీయ ఎన్టీ రామారావు దార్శనికతతో, బసవతారకం గారి స్ఫూర్తితో ఏర్పాటైన ఈ ఆసుపత్రి, గత 25 ఏళ్లుగా పేదలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఆసుపత్రి చేస్తున్న సేవలను కొనియాడారు. అమరావతిలో కొత్తగా ఏర్పాటు చేయబోయే ఆసుపత్రికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

### నేను కేసీఆర్ అంత మంచోణ్ని కాదు..

# వచ్చే ఐదేళ్లు సినిమా చూపిస్తా

### : కేటీఆర్



- ప్రత్యర్థులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన కేటీఆర్
- మా కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టేది లేదని స్పష్టీకరణ
- సప్తసముద్రాలు దాటినా వెతికి పట్టుకొస్తానని శపథం
- వచ్చే ఐదేళ్లు చిట్టి నాయుడుకి, ఆయన బృందానికి సినిమా చూపిస్తానన్న కేటీఆర్
- వర్ధన్నపేట కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన రాజకీయ ప్రత్యర్థులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను తన తండ్రి కేసీఆర్ అంత మంచివాడిని కాదని, తమ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "వచ్చే ఐదేళ్లు ఏదీ మర్చిపోము. మనల్ని ఇబ్బంది పెట్టినోడిని, మనపై కేసులు పెట్టినోడిని మర్చిపోం. అదే సమయంలో మనతో నిలబడిన వాళ్లను కూడా మర్చిపోం. నేను కేసీఆర్ సారంత మంచోడినైతే కాదు. వచ్చే ఐదేళ్లు చిట్టినాయుడుకు, ఆయన బృందానికి సినిమా చూపెట్టే బాధ్యత నాది. పక్కా విడిచిపెట్టను" అని అన్నారు. కార్యకర్తలను వేధించిన వారు ఎక్కడున్నా వదలబోమని కేటీఆర్ హెచ్చరించారు. "రిటైరైనా, పారిపోయినా, సప్తసముద్రాల అవతల దాక్కున్నా.. మా కార్యకర్తలను సతాయించిన ఒక్కొక్కడినీ వెతికి తెచ్చి మీ ముందట నిలబెట్టే బాధ్యత నాది. వదిలిపెట్టే సమస్యే లేదు. ఇది ఊరికే చెప్పడం లేదు, గుర్తు పెట్టుకోండి" అని ఆయన వ్యాఖ్యానించారు.

# మెట్రో పెండింగ్ సమస్యలు..

### కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ



హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ అంశాల పరిష్కారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. జూన్ 22, 23 తేదీల్లో తాను ఢిల్లీ పర్యటనలో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత పత్రాలతో వస్తానని, అధికారులతో కలిసి సమావేశానికి హాజరవుతానని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రధానంగా మెట్రో మొదటి దశకు సంబంధించిన ఐఆర్ఎఫ్‌సీ (ఐఆర్ఎఫ్‌సీ) నిధుల విడుదల, రెండో దశ విస్తరణకు అవసరమైన అనుమతులపై చర్చించాల్సి ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరానికి మెట్రో రైలు అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టు అని ఆయన ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. పెండింగ్ అంశాలపై త్వరితగతిన సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి తన లేఖలో వివరించారు.

### మెట్రో అవినీతికి భయపడే రేవంత్

## డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు

### : రఘునందన్ రావు



తెలంగాణలో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ పొలిటికల్ వార్ నెక్స్ట్ లెవెల్‌కు చేరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను, తప్పులను కప్పిపుచ్చుకోవడానికే కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 టేకోవర్ వ్యవహారంలో తెరవెనుక భారీ ఎత్తున అవకతవకలు, అవినీతి జరిగాయని రఘునందన్ రావు సంచలన ఆరోపణ చేశారు. వీటిపై ఎక్కడ విచారణ జరిగి తనపై కేసులు ఫైల్ అవుతాయో అనే భయంతోనే... సీఎం రేవంత్ రెడ్డి కావాలనే కేంద్రంపై అభాండాలు వేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మెట్రో ఫేజ్-2 పనులను కేంద్ర ప్రభుత్వం తొక్కిపెడుతోందన్న కాంగ్రెస్ ఆరోపణలను ఎంపీ పూర్తిగా కొట్టేశారు. "రాష్ట్రానికి ఐఆర్ఎఫ్‌సీ (×=ఖీజ) నుంచి వచ్చిన భారీ రుణం ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ గ్యారెంటీ (పూచీకత్తు) వల్లే సాధ్యమైంది. కేంద్రమే అంతగా సపోర్ట్ చేస్తున్నప్పుడు, మెట్రో ఫేజ్-2 పనులను మోదీ ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటుంది?" అని తెలంగాణ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ పాలన తీరును రఘునందన్ రావు తనదైన శైలిలో ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గవర్నెన్స్ 'సుతి లేని సంసారం' లాగా తయారైందని ఫైర్ అయ్యారు. సొంత క్యాబినెట్ మంత్రులే ముఖ్యమంత్రి మాటలను అస్సలు ఖాతరు చేయడం లేదని, అందుకే రేవంత్ రెడ్డి తీవ్రమైన ఫ్రస్ట్రేషన్‌లోకి వెళ్లిపోయి కేంద్రంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

### డీటీఓ వెంకన్న మృతిపై

## హరీశ్‌రావు అనుమానాలు!



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వాహనాల తనిఖీలు చేస్తుండగా బొగ్గు టిప్పర్ లారీ ఢీకొని జిల్లా రవాణా శాఖ అధికారి (ఋూ) వెంకన్న దుర్మరణం చెందిన ఘటన ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఈ ఘోర ప్రమాదంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీశ్‌రావు తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ రోడ్డు ప్రమాదంపై అనుమానాలు వ్యక్తం చేశారు. డీటీఓ వెంకన్న మరణం కేవలం ఒక యాక్సిడెంట్ మాత్రమే కాదనే బలమైన సందేహాన్ని హరీశ్‌రావు లేవనెత్తారు. "రాష్ట్రంలో అధికారులను బెదిరిస్తూ అక్రమ దందాలు సాగిస్తున్న ఇసుక మాఫియా, బొగ్గు మాఫియాల ఆటలు మితిమీరిపోయాయి. నిజాయతీగా పనిచేసే అధికారులు వారి అక్రమాలకు అడ్డొస్తే... ఇలా లారీలతో తొక్కించి ప్రాణాలు తీస్తారా?" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. భూపాలపల్లి ఏరియాలో సాగుతున్న అక్రమ ఇసుక, బొగ్గు రవాణా వెనుక ఉన్న అసలు శక్తులు ఎవరు? వారికి సహకరిస్తున్న లీడర్స్ ఎవరు? అనే పూర్తి వివరాలను ప్రభుత్వం తక్షణమే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వెంకన్న ప్రమాదం వెనుక దాగిన నిజాన్ని పూర్తిగా వెలికితీయాల్సిన బాధ్యత ముమ్మాటికీ రాష్ట్ర సర్కార్ పైనే ఉందన్నారు. కేవలం డ్రైవర్‌ను అరెస్ట్ చేసి చేతులు దులుపుకుంటే కుదరదని... ఈ కేసుపై ఒక ఉన్నత స్థాయి సమగ్ర విచారణ జరిపించి, దీని వెనుక ఎవరి ప్రేరేపణ అయినా ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేయాలన్నారు. దోషులను గుర్తించి కఠినంగా శిక్షించడంతో పాటు, భవిష్యత్తులో విధుల్లో ఉండే అధికారులకు ఇలాంటి దారుణాలు జరగకుండా పకడ్బందీ రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

### వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 100 సీట్లు పక్కా

### : మహేశ్ కుమార్ గౌడ్



తెలంగాణలో ఎప్పుడు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించినా కాంగ్రెస్ పార్టీ 100 స్థానాల్లో ఘనవిజయం సాధించడం ఖాయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించిన బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఓట్ల దొంగతనంతో పాటు సీట్ల దొంగతనానికి కూడా బీజేపీ పాల్పడుతోందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని ఏ విధంగా దోచుకున్నారో ప్రజలు ఇంకా మర్చిపోలేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రస్తుతం సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల్లా ముందుకు సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను కావాలనే తిరస్కరించారని ఆరోపించారు. పార్టీ యంత్రాంగాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే లక్ష్యంతో ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు.

## నీట్ విద్యార్థులు ఆ సౌకర్యం వినియోగించుకోవడం చూశాక మనసంతా ఆనందంతో నిండిపోయింది

### : పొన్నం ప్రభాకర్



నేడు జరిగిన రీ-నీట్ పరీక్ష సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వేలాది మంది విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక సౌకర్యం ద్వారా విద్యార్థులు ఎలాంటి రవాణా ఇబ్బందులు లేకుండా సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాశారని ఆయన తెలిపారు. నీట్ విద్యార్థులు ఉచిత ప్రయాణ సౌకర్యం వినియోగించుకోవడం చూశాక మనసంతా ఆనందంతో నిండిపోయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం, విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఈ ఉచిత ప్రయాణ సౌకర్యంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. విద్యార్థుల ఉన్నత లక్ష్యాల సాధనలో వారికి అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రజా పాలనలో భాగంగా విద్యార్థుల సంక్షేమానికి మరిన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

RNI No Tel / 2012 /4241

హైద్రాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

hyderabadestate.co.in

23 మంగళవారం జూన్ 2026

# గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై రేజోనేన్స్ పాఠశాలలో అవగాహన సదస్సు




హైదరాబాద్ స్టేట్ మద్దిరాల (ప్రతినిధి)
అంతర్జాతీయ మత్తుపదార్థాల వ్యతిరేక మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవం జూన్ 26 సందర్భంగా జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు మద్దిరాల మండల కేంద్రంలో గల రేజోనన్స్ పాటశాల నందు పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి డ్రగ్స్ నిర్మూలన, గంజాయి నిర్మూలన పట్ల విద్యార్థులను చైతన్యవంతం చేశాం అని ఎస్ఐ ఏం వీరన్న తెలిపరు. మాదకద్రవ్యాల నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం జూన్ 26 సందర్భంగా మండల పరిధిలో వారం రోజులపాటు డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థి దశ నుంచే గంజాయి లాంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, జీవితాలను నాశనం చేసే వ్యసనాల బారిన పడకూడదని పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను వివరించారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలు వాడినా, విక్రయించినా లేదా రవాణా చేసినా చట్టపరంగా ఎదురయ్యే కఠినమైన శిక్షలను హెచ్చరించారు. విద్యార్థులు కేవలం చదువు, క్రీడలపైనే దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఎవరైనా మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100, 112 కు, తెలంగాణ రాష్ట్ర ఈగల్ పోలీస్ టోల్ ఫ్రీ నంబర్ 1908 కి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచబడుతాయని తెలిపారు. మత్తుపదార్థాల రహిత సమాజ స్థాపనకు అందరూ కలిసికట్టుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ప్రత్యేక ఆకర్షణగా యాంటీ డ్రగ్స్ సోల్జర్ సెల్ఫీ స్టిక్.. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో యాంటీ డ్రగ్ సోల్జర్ సెల్ఫీ స్టిక్ ను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులు మేము సైతం మాదాకద్రవ్యాల నిర్మూలన సైనికులుగా ఉంటామని సెల్ఫీ స్టిక్ వద్ద ఫోటోలు దిగి పేర్లు నమోదు చేసుకున్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్ల సమస్యలను పరిష్కరించకపోతే కలెక్టర్ కార్యాలయం వరకు ప్రజలతో ఉద్యమాలు చేస్తాం



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డిప్రతినిధి కృష్ణ చారి జూన్ 22:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని పలు గ్రామాలలో రహదారులు పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో రోడ్లు చెరువులను తలపిస్తూ ప్రమాదాలకు నిలయంగా మారాయి. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు మరియు సాధారణ ప్రజలు నిత్యం రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, భారతీయ జనతా పార్టీ మహేశ్వరం మండలం ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించబడింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ రహదారుల అభివృద్ధిని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గౌర్నమెంట్ నుండి శంక్షన్ అయినా రోడ్లను తక్షణమే ప్రారంభించాలి అదేవిదంగా దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయాలని, కొత్త రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే కలెక్టర్ కార్యాలయం వరకు ప్రజలతో కలిసి మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కోకన్వీనర్ కాసుల అనంతయ్య , జిల్లా కౌన్సిల్ మెంబెర్ మాధవ చారి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్, ఆఇళ్ల యాదయ్య గౌడ్, జిల్లా గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి పాండు నాయక్, ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, మండల మీడియా సీన్వీనర్ మోతే యాదయ్య, బిజెపి సీనియర్ నాయకులు, సర్పంచ్లు, వివిధ మోర్చాల అధ్యక్షులు,శక్తి కేంద్ర ఇన్చార్జిలు, మరియు బూత్ అధ్యక్షులు సహా పలువురు ప్రముఖులు, మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. "ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రోడ్ల నిర్లక్ష్యాన్ని ఇక సహించం వెంటనే రోడ్ల మరమ్మతులు చేపట్టాలి" అని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మోతే యాదయ్య మహేశ్వరం మండల మీడియా కన్వీనర్.

# తెలంగాణ ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ చీర కేఎల్ఆర్



హైదరాబాద్ స్టేట్ సంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 22:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..జీహెచ్ఎంసీ పరిధిలో నేటి నుండి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం డివిజన్ల వారీగా నిర్వహించబడనున్న సందర్భంగా, మహేశ్వరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తమ తమ వార్డులలో జరిగే చీరల పంపిణీ కార్యక్రమాల్లో తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) పిలుపునిచ్చారు
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి ఆడబిడ్డకు గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన పేర్కొన్నారు.
అర్హులైన ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కాంగ్రెస్ శ్రేణులందరూ ప్రజలతో కలిసి ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని కేఎల్ఆర్ కోరారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది

## ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య లభిస్తుంది

## ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అనే నినాదంతో ముందుకు వెళ్దాం





హైద్రాబాద్ ఎస్టేట్ న్యూస్ /వరంగల్ ప్రతినిధి ప్రకాష్ :
గీసుగొండ మండలంలో 500 మార్కుల కంటే ఎక్కువ వచ్చిన 17 మంది విద్యార్థులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 16వ డివిజన్ ధర్మారంలోని ప్రభుత్వ పాఠశాల యందు గీసుగొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్ సి లో 500 పైగా మార్కులు వచ్చిన విద్యార్థినీ,విద్యార్థులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సన్మానించి, బహుమతులను ప్రధానం చేశారు. అంతకముందు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని విస్తృత ప్రచారం చేసి ప్రభుత్వం పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో 500 మార్కుల కంటే ఎక్కువ వచ్చిన విద్యార్థులను సన్మానం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు ఉన్నాయని, ఉత్తమ నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. వ్యక్తిగతంగా ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టితో జ్ఞానం,విద్య అందించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 589 మార్కులు రావడం,542 మార్కులతో ధర్మారం విద్యార్థి మండల టాపర్ గా నిలవడం గర్వకారణం అన్నారు. ప్రవేట్ పాఠశాలలు వ్యాపార దృక్పథంతో ముందుకెళ్తున్నాయని,ప్రభుత్వం పాఠశాలల పట్ల విస్తృతంగా ప్రచారం చేయాలి అన్నారు. సెమీరెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటుచేసి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. దేశంలోనే మంచి విద్యా వ్యవస్థను ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రైవేట్ రెసిడెన్షియల్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు తీసుకునే ప్రతి ఒక్కరు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తారని అన్నారు. ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని విస్తృత ప్రచారం చేసి ప్రభుత్వం పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య పెంచాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్యం, పౌష్టికాహారాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాల నుండి ఇంటర్మీడియట్ వరకు బ్రేక్ఫాస్ట్ వరకు ఏర్పాటు చేశామని అన్నారు.

# ఖరీఫ్ ధాన్యం ప్రతి గింజ కొనాల్సిందే

## కేంద్రాన్ని సాకుగా చూపితే వదిలేది లేదు

## అవసరమైతే ప్రభుత్వ మెడలు వంచుతాం

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి



మెదక్,జూన్ 21(హైద్రాబాద్ ఎస్టేట్):
ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని, కేంద్ర ప్రభుత్వాన్ని సాకుగా చూపి బాధ్యతల నుంచి తప్పించుకోవాలని చూస్తే బీఆర్ఎస్ పార్టీ తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి హెచ్చరించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..గత రెండేళ్లుగా ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి పూర్తిగా చేతులెత్తివేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు అన్యాయం జరిగితే ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింపజేసేలా ఆందోళనలు చేపడతామని,ప్రతి గింజ కొనుగోలు అయ్యే వరకు తెలంగాణ రైతాంగానికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే తెలంగాణను స్తంభింపజేసి ప్రభుత్వ మెడలు వంచి ధాన్యం కొనుగోలు చేయించేలా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఎన్నికల ముందు రైతుబంధు ఎకరాకు రూ.12 వేలుగా పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఆ హామీని అమలు చేయలేదని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేంద్రం కొనకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే ధాన్యం కొనాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ నాయకులు,నేడు కేంద్రాన్ని సాకుగా చూపడం వారి దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు. సన్నధాన్యానికి క్వింటాల్కు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేశారని విమర్శించారు. రైతులు పండించిన పంటను పూర్తిగా కొనుగోలు చేసే దమ్ము లేకపోయినా,కొన్ని రకాల వరి ధాన్యాలనే పండించాలని సూచించడం రైతులకు నష్టం కలిగించే చర్య అని పేర్కొన్నారు. తక్కువ దిగుబడి వచ్చే రకాల వైపు రైతులను మళ్లించడం ద్వారా కొనుగోలు భారం తగ్గించుకోవాలనే ప్రయత్నం జరుగుతోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో రైతుబంధు,రైతు బీమా,24 గంటల ఉచిత విద్యుత్,మిషన్ కాకతీయ,కాళేశ్వరం వంటి పథకాల ద్వారా వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమంపై దృష్టి సారించి తన వైఖరిని మార్చుకోవాలని,లేకపోతే రైతుల నుంచి భారీ వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని తిరుపతిరెడ్డి హెచ్చరించారు.





ఈనెల 25న షాబాద్ గిరిజన తాండాలో సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు మెదక్,జూన్22(హైద్రాబాద్ ఎస్టేట్): మెదక్ జిల్లా,టేక్మాల్ మండల పరిధిలోని షాబాద్ గిరిజన తాండాలో ఈనెల 25 నుండి27 వరకు గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు షాబాద్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రభు,లునావత్ పవన్ నాయక్,రమావత్ సర్దార్ నాయక్ లు ఆదివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 25న(గురువారం)ఉదయం గణపతి పూజ,పుణ్యహ వచనం,గురు ప్రార్థన,అఖండ దీపారాధన,తదితర కార్యక్రమాలు,26న(శుక్రవారం) మండప పూజలు,అన్నదివాసం, కనక దివాసం,పుష్ప దివాసం,మూల మంత్ర హోమం,మండప దేవత హోమం,తదితర కార్యక్రమాలు 27న(శనివారం)మండప పూజలు,దుర్గా భవాని,సేవాలాల్ పంచామృతం,మహాభిషేకం,యంత్ర ప్రతిష్ఠ,విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, సాయంత్రం 04.00గం.కు బోనాలు సమర్పణ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి ఆయా గిరిజన తాండాలోనీ సేవాలాల్ భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పాపన్నపేట చేనేత సహకార సంఘం అధ్యక్షులుగా కొడపాక విట్టల్



మెదక్,జూన్22(హైద్రాబాద్ ఎస్టేట్):మెదక్ జిల్లా, పాపన్నపేట చేనేత సహకార సంఘం సంఘానికి సోమవారం రోజు ఎన్నికలు నిర్వహించించినట్లు ఎన్నికల అధికారి,జిల్లా సహకార అధికారి కార్యాలయం (మెదక్) టి.ఉమాశంకర్ సీనియర్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. అధ్యక్షులుగా కొడపాక విట్టల్, ఉపాధ్యక్షులుగా పల్లె సంగమేశ్వర,కోశాధికారిగా అచుకట్ల గురునాధం, కార్యదర్శిగా కొడపాక వెంకటేశం, డైరెక్టర్ లుగా దాసరి యాదయ్య, చామంతుల మల్లయ్యా, చింతకుంట రంగయ్య,పల్లె లక్ష్మణ్,కొడపాక సావిత్రి లు ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మెన్ విట్టల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిని కట్టబెట్టినందుకు చేనేత కుల సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. అన్ని విధాలుగా సంఘాన్ని,సంఘం సభ్యులను అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు.

# పిడుగు పడి బర్రె మృతి



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి)
మద్దిరాల మండల కేంద్రంలో నిన్న రాత్రి పడిన గాలి దుమారం తో పాటుపిడుగుల వర్షం కురవడంతో పిడుగు పడి మండల కేంద్రానికి చెందిన రైతు భుతం వీరయ్య తన వ్యవసాయ బావి వద్ద పాడి బర్రె కట్టివేసి వచ్చి తెల్లారి పోయేసరికి పిడుగు పడి బర్రె చనిపోయినది.
రైతు మాట్లాడుతూ సుమారు గా అరవై వేల రూపాయలు విలువచేసే బర్రె చనిపోవడంతో వీరయ్య కుటుంబం శోభసముద్రంలో మునిగిపోవడం జరిగినది అతను ఇష్టపడి సాదుకున్న బర్రె చనిపోవడం వలన రైతు వీరయ్య బాగా ఏడవడం మిగతా రైతులందరికి బాధ కలిగించినది.

## నందివనపర్తిలో శ్రీ వాసవి డెవలపర్స్ భూమి పూజ..
### ముఖ్య అతిథిగా సిహెచ్ యాదయ్య
### మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య




( హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్22:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో శ్రీ వాసవి డెవలపర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీ వాసవి డెవలపర్స్ ఎండీ రాంబాబు సిహెచ్ యాదయ్యని శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రాజెక్టు అభివృద్ధి,గ్రామ ప్రగతి మరియు ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనపై చర్చించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,సంస్థ ప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డ చదువుకు అండగా నిలబడ్డ కానా సంస్థ




హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) హైదరాబాద్
సల్లూరి ప్రియమణి పదవ తరగతిలో 570/600 మార్కులు సాధించి కూడా పై చదువులకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో , తన ఇంటర్ చదువు ప్రశ్నార్థకంగా ఉన్న సమయంలో ప్రభుత్వ టీచర్ దత్తు(డి.ఆర్.పి కౌన్సిలర్)బోటనీ లెక్చరర్ వీరబాబు కానా సంస్థ గురించి తెలుసుకొని సల్లూరి ప్రియమణి ఙ/శీ సత్తయ్య గౌడ్ విషయాన్ని కానా స్థానిక ప్రతినిధి గణేష్ నాతి దృష్టికి తీసుకురాగా , వెంటనే అమెరికాలో ఉన్న కె.ఏ.ఎన్.ఏ సంస్థ వారు, 80 వేల రూపాయలు ఫీజు స్థానిక ప్రతినిధులు నాతి గణేష్,బాల్నే రామచంద్రుడు ద్వారాకట్టించి , విద్యార్థిని మొదటి సంవత్సరానికి చేయూతనిచ్చారు , విద్యార్థిని ప్రియమణి కూడా తనచదువును కొనసాగించి, మంచి ప్రతిభ కనబర్చి, ఉత్తీర్ణత సాధించి ఆదర్శంగా ఉంటానని బృందం సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కానా వారు, దత్తు, ఆల్ఫోర్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ కేషవ్ ,సాయి క్రిష్ణ, వీరబాబు పాల్గొని. విద్యార్థిని మోటివేట్ చేయడం జరిగినది. ఎలాంటి సంబందం లేకున్న మానవత దృక్పథంతో ప్రియమణి చదువులకు ఆర్థిక సహకారం చేసిన కె.ఏ.ఎన్.ఏ సంస్థవారికి ఆల్ఫోర్స్ ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వంజరపల్లి గ్రామ ప్రజల పై ఇంటి పన్నుల భారాన్ని తగ్గించాలి
### గ్రామస్తులు సమస్యల పై గ్రామ పంచాయితీ కార్యదర్శి కి మెమోరాండం అందజేత

హైద్రాబాద్ ఎస్టేట్ న్యూస్ /వరంగల్ ప్రతినిధి ప్రకాష్ :
ఈ సందర్భంగా గ్రామ ముఖ్య నాయకులు సోమిడి శ్రీనివాస్, పొన్నాల ప్రతాప్ వార్డ్ నెంబర్, నల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సంగం మండలం వంజరపల్లి గ్రామంలో రైతులు, రైతు కూలీలుగా గ్రామంలో ఉంటూ పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. ప్రభుత్వం ఒక వైపున ప్రజలపై పన్నుల భారం పడకుండా ఏ రకంగా తగ్గించాలనే విధంగా ఆలోచిస్తున్న క్రమంలో వంజరేపల్లి గ్రామంలో దీనికి భిన్నంగా ఇంటి పన్నులను అధికంగా వసూలు చేసే పరిస్థితి కొనసాగించే విధంగా ఉండడం జరుగుతుంది. ప్రజలపై ఆర్థికంగ అనేకమైన బారాలతోని పాటుగా ఇంటి పన్నులు బారం కూడా పడే అవకాశాలు ఉంటున్నాయి. వెంటనే గ్రామ కార్యదర్శి గారు ఇట్టి విషయాన్ని విరమించుకొని పన్నుల భారాన్ని తగ్గించే విధంగా చూడాలని గ్రామస్తులు గ్రామ కార్యదర్శి గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కౌడగాని సాంబశివరావు, సిర్ల రవీందర్, గోనె రాజు, పొన్నాల రాజు, సోమిడి రవీందర్ , గోనె రాజు,మోర్తల




సమ్మయ్య, ఎరుకల కేశవరెడ్డి, పొన్నాల జనార్ధన్, గోనె రామచందర్, ఎరుకల మల్లయ్య ఇంకా ఇతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వెంటనే యూనిఫార్మ్స్ అందించాలి ఎస్ ఎఫ్ ఐ
### తెలంగాణ రాష్ట్రంలో ఫీజులు
### నియంత్రణ చట్టం తీసుకురావాలి,
### రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలి
### ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలను మూసివేయాలి
### హనుమకొండ నగరంలో ప్రైవేట్ కార్పొరేటు పాఠశాలలకు కొమ్ము కాస్తున్న విద్యాశాఖ అధికారులు
### ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా
### అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు

హైద్రాబాద్ ఎస్టేట్ న్యూస్ /హన్మకొండ కలెక్టరేట్ ప్రతినిధి ప్రకాష్ :
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు యూనిఫామ్స్ వెంటనే అందించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు సోమవారం రోజున ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు ఈ క్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కలెక్టర్ కి వినతి పత్రం అందజేసేందుకు కలెక్టర్ కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన క్రమంలో పోలీసులు అరెస్ట్ చేసి సుబేదారి పోలీస్ స్టేషన్కు ఎస్ఎఫ్ఐ నాయకుల ను తరలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇప్పటివరకు యూనిఫార్మ్స్ రాలేదన్నారు విద్యార్థులకు సరైన మౌలిక సదుపా లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు పాఠశాలలు ప్రారంభమై పది రోజులు అవుతున్న కూడా ఇప్పటివరకు విద్యాశాఖ అధికారులు విద్యార్థుల సమస్యల ను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థల కు కొమ్ముకాస్తూ విచ్చలవిడిగా వాటికి అనుమతులు ఇస్తూ పెంచి పోషిస్తున్నారు అన్నారు ప్రైవేటు




పాఠశాలలు యూనిఫాంసు పాఠ్యపుస్తకాలు టై షూ బెల్టు అమ్ముతున్న కూడా విద్యశాఖ అధికారులు ప్రభుత్వం ఎవరు కూడా పట్టించుకోవడంలేదన్నారు హనుమకొండ నగరంలో అనుమతులు లేని ప్రైవేట్ కార్పొరేటు పాఠశాలలు జూనియర్ కళాశాలలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న కూడా విద్యశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు ఎల్కేజీ యూకేజీ చదివే విద్యార్థులకు లక్ష రూపాయల ఫీజు హానుమకొండ నగరంలో కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఫీజు రూపంలో వసులు చేస్తున్నారన్నారు ఇంత జరుగుతున్న హనుమకొండ డిఇఓ గారు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలన్నారు అలాగే అనుమతులేని ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను వెంటనే మూసివేయులన్నారు తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్ మెంట్ ను వెంటనే విడుదల అలాగే రాష్ట్రానికి వెంటనే విద్యశాఖ మంత్రిని నియమించాలన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు ప్రధాన సమస్యలు మరుగుదొడ్ల టాయిలెట్ రూమ్స్ త్రాగునీరు మెనూ ప్రకారం భోజనం స్పోర్ట్స్ కిడ్స్ కంప్యూటర్ ల్యాబ్స్ సరైన తరగతుగదులు గదులలో ఫ్యాన్స్ లెట్స్ యూనిఫామ్స్ ఇలాంటి సమస్యలతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు వెంటనే వారి యొక్క సమస్యలను పరిష్కరించమన్నారు లేదంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని విద్యాశాఖ అధికారులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ ,జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్, జిల్లా కమిటీ సభ్యులు బొచ్చు ఈశ్వర్ ,ఎండి ఇస్మాయిల్, చెన్నూరి సాయికుమార్, పవన్ కుమార్,సాల్మన్ రాజ్, అనుపు, అభిషేక్ ,రణదీప్ ,ప్రభాస్, మల్లేష్ నాగరాజ్ ,సురాజ్ ,పవన్ రాహుల్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు






RNI No Tel/2012/4241
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in

# దళిత గిరిజనులను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

## ---కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర

హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) ఎల్బీనగర్

చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ల హామీలు అమలు చేయకుండా బస్సు యాత్ర చేయడం సిగ్గుచేటు బస్సు యాత్ర పేరుతో మరోసారి లంబాడీలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయకుండా ప్రజల దగ్గరికి వస్తే తిరుగుబాటు తప్పదు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 30 నెలలు అయినా ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా మళ్లోసారి మోసం చేయబోతుంది తస్మాత్ జాగ్రత్త 50 సంవత్సరాల గిరిజనులకు రిజర్వేషన్ల ఇందిరా గాంధీ ఇచిది అనే పేరుతో లంబాడి. ఎరుకల ప్రజలను బానిసలు చేయడానికి మారో సారి బస్సు యాత్ర పేరుతో ఎరుకల గూడాలు లంబాడి తండాల్లోకి వస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి.కోనేటి నరసింహ తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డిమాండ్ చేశారు. 50 ఏళ్ల రిజర్వేషన్ల గురించి మాట్లాడే ముందు లంబాడీ ఎం.పీ, ఎమ్మెల్యేలు, మాజీ తాజా ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ లంబాడీ నాయకులు తెలంగాణ ఆదివాసి ఎరుకల లంబాడీ సమాజానికి సమాధానం చెప్పాలి. రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో లంబాడీల కోసం చేసిన ప్రధాన పని ఏమిటి తండాల అభివృద్ధిపై మీ శ్వేతపత్రం ఇచ్చే దమ్ముందా ఎస్.టి డిక్లరేషన్‌లో ఎరుకల లంబాడీలకు ఇచ్చిన హామీల అమలు స్థితి ఏమిటి 50 ఏళ్ల చరిత్ర గురించి చెప్పే ముందు రెండున్నర ఏళ్లలో ముఖ్యమంత్రి నియోజకవర్గంలో లంబాడీల భూములకు రక్షణ ఉందా లంబాడీల మహిళలు పై దౌర్జన్యం చేసి కేసులు పెట్టి జైలుకు పంపింది నిజం కాదా గిరిజన ఉద్యోగుల పరిస్థితి రోజు రోజు దిగజారి భయం భయంగా బ్రతుకుతున్నది నిజం కాదా ఇందిరమ్మ ఇళ్ళు లు ఎక్కడ సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి సాధ్యమయ్యే వరకు ఈ దేశంలో ప్రగతి ప్రగతి సాధించలేమన్నారు విశ్వ మానవుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల కు రిజర్వేషన్లను కల్పించి వారి జీవితాలలో వెలుగులు నింపేందుకు అందుకే ఆనాడు బాటలు వేశారు. ఆ యుగపురుషుడు కలలుగన్న సమసమాజ నిర్మాణం కోసం బలమైన అడుగులు పడింది టిఆర్ఎస్ హయాంలోని.

దళిత గిరిజన బిడ్డలు కూడా ఆర్థికంగా ఎదగాలన్న సంబంధం తన ఆలోచన అక్షర రూపమే ప్రతిష్టాత్మక పథకం దళిత బంధు. గిరిజన ఆడబిడ్డలకు భరోసాగా కళ్యాణ లక్ష్మి మొదలై అన్ని వర్గాలకు పేదలకు చేరింది. ఈ పథకం కూడా గిరిజన వర్గాలలో మొదలుపెట్టి అన్ని వర్గాల పేదలకు అందించాలన్నదే టిఆర్ఎస్ అంతిమ లక్ష్యం.కానీ అనాసవరంగా దృక్పచారం చేసి అద్భుతమైన పథకానికి ఆదిలోనే విఘాతం కలిగించారు. ఇల్లు లేని ఎస్సీ ఎస్టీ గృహ నిర్మాణానికి ఇంటి స్థలం తో పాటు ఐదు లక్షల తోడు ఒక లక్ష అదనంగా అంటే ఆరు లక్షలు ఇస్తామని చెప్పిన మాట ఏమైంది. ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు విద్యాజ్యోతి పథకం కింద పదో తరగతి పాస్ అయితే 10000, ఇంటర్ పాస్ అయితే 15,000,డిగ్రీ పాస్ అయితే 25000, ఎంపిల్,పి హెచ్ డీ చేస్తే ఐదు లక్షల నగదు ప్రోత్సాఖాలుఇస్తామన్న హామీ ఏమైంది. గిరిజన విద్యార్థులకు స్కూటీ ఎక్కడైనా. విదేశాల్లో చదువుతున్న ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఆర్థిక సాయం అన్నారు కొత్తవారికి దేవుడు ఎరుగు ఉన్న వారి ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో వారి భవిష్యత్తు అంధకారంలో పడింది.ప్రభుత్వం చేపట్టే అన్ని కాంట్రాక్టర్లు ఎస్సీలకు 18 శాతం ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు వర్తింప చేస్తామన్న హామీ ఏమైంది. ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ పోచకాలు పొందే కంపెనీల్లో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పన ఏమైంది. బి.ఏ.ఎస్ విద్యార్థి విద్యార్థులకు స్కీం బకాయిలు ఎక్కడ భూములపై హక్కులు కల్పించాల్సింది పోయి లాక్కుంటారా. రెండున్నర ఏళ్లలో అణగారిన వర్గాల నుంచి ఏకంగా 50 వేల ఎకరాలకు పైగా అసైన్డ్ భూములను లాక్కున్న మాట వాస్తవం కదా, పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజన రైతులకు నాలుగు లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చిరారు.

దళిత గిరిజన ఆదివాసి బిడ్డలు రోజుకోచోట ఆందోళన చేస్తూనే ఉన్నారు మీ మాటలకు చేతులకు పొంతన ఉందా కేవలం రెండు పర్యాయాల్లో ఎస్టీ సంక్షేమానికి నాలుగింతలు పెంచిన ఘనత కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానిదే. 2014 15లో 746 కోట్లుగా ఉన్న ఖర్చును 2023-24 నాటికి 2359 కోట్లకు పెంచి గిరిజన ఆదివాసి బిడ్డల జీవితాల్లో వెలుగు నింపాం. మేము దాదాపుగా నాలుగింతలు పెంచితే మీరు అధికారంలోకి రాగానే 2024 25 లో 1746 కోట్లకు తగ్గించారు. ఇది ఎస్టీలను మోసం చేయడం కాదా దగా చేయడం కాదా. 2024 25 లో గిరిజన సంక్షేమానికి ఎస్టిఎఫ్టిఎఫ్ కోసం బడ్జెట్లో 1756 కోట్లు కేటాయించామని గొప్పలు.

కానీ వాస్తవంగా ఖర్చు చేసింది కేవలం 973 కోట్లు.

అంటే సగానికి సగం పూత పెట్టారు మిగిలిన ఎస్టీ నిధులతో ఎవరి ఖాతాలు నింపారు ఎస్టీ బిడ్డలకు సమాధానం చెప్పాలి.

గిరిజన విద్యార్థుల కు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్ కోసం బడ్జెట్లో పెట్టిన రూపాయలు 65 కోట్లు.

ఖర్చు పెట్టింది కేవలం కోటి 79 లక్షలు. ఫ్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ కోసం 53 కోట్లు కేటాయించి ఖర్చు చేసింది అక్షరాల ఐదు కోట్లు మాత్రమే. విదేశాల్లే చదువుకోవాలని పేద గిరిజన విద్యార్థుల కోసం అంబేద్కర్ ఓ ఆర్ సి సి విద్యానిధి కింద 38 కోట్లు పెట్టి ఖర్చు చేసింది కేవలం 16.70 8 కోట్లు. ఇలా 2024 25 లో నిధులు ఖర్చు చేయకుండా గిరిజనులను తగా చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. బట్టలు స్టిచ్చింగ్ 11 కోట్లు ఎక్కడ ఇప్పుడు ఏకంగా 2026 27 బడ్జెట్లో 18745 కోట్లు ఇస్తామని గొప్పలు చెప్పుకుంటున్నార పాత బకాయిలను కలిపి పేరుకు పెద్ద సంఖ్యను చూపించి ఏం ప్రయోజనం అందులో సగం కూడా ఖర్చు చేయకపోతే ఎస్టీ బిడ్డలకు ఏం లాభం. గిరిజన పిల్లల చదువుల మీద అక్షరాల 1750 కోట్ల రూపాయల కోత పెట్టడం వాస్తవం కాదా. ఓవైపు నిధుల్లో కోతలు మరోవైపు అర్ధరాత్రి అమానుషాలు.

లగచర్లలో గిరిజన ఆడబిడ్డలపై జరిగిన దాష్టకం చరిత్ర మరిచిపోదు.

బలవంతంగా వారి భూములను లాక్కుని, ఆదివాసి సోదరులు అక్రమ అరెస్టులు చేసిన విషయం తెలుసు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయం. కెసిఆర్ ప్రభుత్వంలో. ఎరుకల వారికి ఎరుకల నాంచారమ్మ జాతర ప్రభుత్వం జాతర



కనిపించింది. తెలంగాణలో పందులు సహకార సంఘాలు ఏర్పాటుచేసి 60 కోట్ల బడ్జెట్ కేటాయించి. నిజాంపేట ఎరకల వారి కోసం ఒక ఎకరం భూమి మూడు కోట్లు బడ్జెట్ కేటాయించి భవనంగపించింది

కెసిఆర్ హయాంలో మావ నాటే మావరాజ్ - తండాలో మా రాజ్యం సహకారం చేసి.

3146 గిరిజన తండాలు గూడాలకు/ గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ది

గిరిజన గ్రామ పంచాయతీలలో గ్రామపంచాయతీ భవనాలు తో వాడలల్లో పాటు తండాలకు డ్రైనేజీలు, సిసి రోడ్లు, తండా నుండి గ్రామానికి బి టీ లింక్ రోడ్లు ఇవ్వడం జరిగింది.

గిరిజనులకు 6 శాతం ఉన్న రిజర్వేషన్లను జనాభా ప్రతిదిన 10% రిజర్వేషన్లను పెంచడం జరిగింది.

గిరిజన ఆదివాసి అభ్యున్నతికి ఆనాడు బాటలు వేస్తే ఈనాడు అడుగడుగున బీటలు దళిత గిరిజనుల ఓట్లపై ఉన్న ప్రేమ బడ్జెట్ కేటాయింపులు కూడా చూపి ఉండి ఉంటే ఇవాళ మన బిడ్డల పరిస్థితి ఇలా ఉండేది కాదు.

ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్లు పెట్టిన ప్రతి హామీ కనీసం ఈ బడ్జెట్ లో నైనా నిధులు కేటాయించండి. ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయండి.అప్పుడైనా రెండున్నరలలో చేసిన తప్పులను కొద్దిగా నైనా సరిదిద్దినట్లు ప్రభుత్వానికి తెలిపారు.

## పాతపద్ధతిలోనే ఫీజు రియంబర్స్ మెంట్ అమలు చేయాలి

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



హైదరాబాద్, జూన్ 22: విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కాచిగూడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్ర చేస్తోందని, అందులో భాగంగానే జీఓ 7ను రద్దు చేసినట్టే చేసి 8,9 జీవోలను తెచ్చి బీసీలకు ఉరితాడు బిగించిందని ఆయన ఆరోపించారు. గత నాలుగేళ్లుగా ఫీజుల బకాయిలు ఇవ్వకుండా ప్రభుత్వం బీసీ విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఫీజుల బకాయిలు విడుదల చేయకపోతే సీఎం, మంత్రుల పర్యటనలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. 14 లక్షల మంది విద్యార్థులకు రావలసిన 7వేల కోట్ల ఫీజుల బకాయిలు విడుదల చేయాలని గత రెండు సంవత్సరాలుగా శాంతియుతంగా దీక్షలు, ధర్నాలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోడం విచారకరమని అన్నారు.

## మేడిపల్లి సీఐగా జలంధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు






హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మేడిపల్లి

మేడిపల్లి పోలీస్‌స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా జలంధర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు తీసుకు న్నారు. ఇక్కడ ఇప్పటి వరకు విధులు నిర్వహించిన చింత శంకరయ్య హిమాయత్ నగర్ కు బదిలీ పై వెళ్ళారు. ఈరోజు (హైదరాబాద్ ఎస్టేట్ దినపత్రిక) ఎడిటర్ బట్టు లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.

గతంలో వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించి. పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నట్టుగా. మేడిపల్లి పోలీస్ స్టేషన్ల లో ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి అర్థం వచ్చేలా విధులు నిర్వహిస్తారని ఆశిస్తున్నట్లుగా తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కార కొరకు అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ముఖ్యంగా సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రయత్నించాలని కోరారు. సీఐ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీసింగ్ నిర్వహిస్తానని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. నేరాల నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారా నికి ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిల్డర్ నోముల యాదగిరి,కడెం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డి సహకారంతో బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ ఎర్ర శంకరయ్య




హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణాచారి జూన్ 22

మహేశ్వరం నియోజకవర్గం గట్టుపల్లి తండా నుండి దాతి గూడెం వరకు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో కోటి 80 లక్షలతో బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన గట్టుపల్లి సర్పంచ్ ఎర్ర శంకరయ్య బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ ఎర్ర శంకరయ్య మాట్లాడుతూ మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి సహకారంతో గట్టుపల్లి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నది అన్నారు 6 /7 /2023 రోజున ప్రారంభించిన రోడ్డు పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిధుల కొరతతో ఆగిపోయిన విషయం తెలుసుకున్న సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయడం వలన బీటీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది అన్నారు సబితా రెడ్డిగట్టుపల్లి గ్రామ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో 8వ వార్డు సభ్యులు ఎర్ర శేఖర్ మాజీ రెండో వార్డు సభ్యులు లంకాల విష్ణువర్ధన్ రెడ్డి మాజీ కోఆప్షన్ సభ్యులు ఏనుగొండ శేఖర్ యాదవ్ మల్రెడ్డి గోవర్ధన్ రెడ్డి మల్రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి కొట్టం మోహన్ రెడ్డి శ్రీనివాసరాజు కుమ్మరి వెంకటేష్ ఎ నుగొండ రామదాస్ జవాజి సందీప్ యాదవ్ నక్క నరసింహ యాదవ్ పాల్గొన్నారు

# మాకు న్యాయం చేయండి

## --- గిరిజన సంక్షేమ గురుకుల కార్యాలయం ఎదుట ఉపాధ్యాయుల నిరసన

హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి)తాడేపల్లి

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో పది, పదిహేనేళ్లుగా ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గిరిజన సంక్షేమ గురుకుల కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. మెగా డీఎస్సీ కారణంగా తమ ఉపాధి కోల్పోయామని, గురుకుల బైలాస్‌కు విరుద్ధంగా తమ పోస్టులను డీఎస్సీలో విలీనం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

తమ నియామకాలకు ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని, లేకపోతే కాంట్రాక్టు విధానంలోకి తీసుకోవాలని లేదా రెగ్యులర్ చేసి మిగిలిన ఖాళీలను భర్తీ చేసుకోవాలని గతంలోనే ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ఈ డిమాండ్లపై గతంలో 45 రోజుల పాటు ఆందోళన చేసినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదన్నారు. తమ సమస్యలపై గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, శాఖ కార్యదర్శి హామీ ఇచ్చారని, మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా న్యాయం చేస్తారని భరోసా కల్పించారని ఉపాధ్యాయులు తెలిపారు. అయితే కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు వారాలు గడిచినా తమ భవిష్యత్తుపై స్పష్టత లేకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నామని పేర్కొన్నారు.

మంత్రి అందుబాటులో లేకపోవడంతో సమస్యకు ఏదో ఒక పరిష్కారం లభించాలనే ఉద్దేశంతో గురుకుల కార్యాలయానికి వచ్చినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. తమకు న్యాయం చేయాలని శాఖ కార్యదర్శిని కోరగా, “మంచి చేయాలనే ఆలోచన ఉంది.. మంచి జరగాలని కోరుకుంటున్నాను“ అని ఆయన స్పందించినట్లు చెప్పారు.

ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు చిన్నపిల్లలతో కలిసి కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కొనసాగించారు. ప్రభుత్వం హామీలు ఇచ్చి తమను నమ్మించి మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో గిరిజన ఉపాధ్యాయులు అక్కడికి చేరుకోగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు.

తమ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) జారీ చేసిన తర్వాతే అక్కడి నుంచి





కదులుతామని ఉపాధ్యాయులు స్పష్టం చేశారు. తమను తిరిగి విధుల్లోకి పంపిస్తే పాఠశాలలకు వెళ్తామని, లేకపోతే ఎన్ని రోజులైనా కార్యాలయం ఎదుటే నిరసన కొనసాగిస్తామని హెచ్చరించారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
23 మంగళవారం జూన్ 2026

# లష్కర్‌గూడ బ్రిడ్జిపై బీఆర్ఎస్ పోరుబాట

## – వారం రోజుల్లో పనులు ప్రారంభించకపోతే ఉద్యమం. మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 22:-





ఇబ్రహీంపట్నం: అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని లష్కర్‌గూడ, సుర్మాయిగూడ, అనాజ్‌పూర్, మజీద్‌పూర్, గుంతపల్లి, గండిచెరువు గ్రామాల ప్రజలు ఉపయోగిస్తున్న ప్రధాన మార్గంలో ఉన్న వంతెన సమస్యను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ప్రజలకు నిత్య రాకపోకలకు కీలకమైన ఈ ప్రాంతంలో ఉన్న తక్కువ ఎత్తు వంతెన వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని, ఎన్నో ప్రమాదాలు చోటుచేసుకున్నప్పటికీ పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి లష్కర్‌గూడ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, గత ప్రభుత్వ కాలంలోనే ఆధునిక హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ఆమోదం పొందడంతో పాటు అవసరమైన పరిపాలనా ప్రక్రియలు పూర్తయ్యాయని తెలిపారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆ పనులను ముందుకు తీసుకెళ్లడంలో విఫలమైందని ఆరోపించారు.ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన ప్రజాప్రతినిధులు రాజకీయ ప్రచారాలకే పరిమితమవుతున్నారని, అభివృద్ధి పనుల అమలులో చిత్తశుద్ధి కనిపించడం లేదన్నారు.
ఇప్పటికే మంజూరైన ప్రాజెక్టులను కొత్తగా తమ ఘనతగా ప్రచారం చేసుకోవడం కన్నా వాటిని పూర్తి చేయడం ముఖ్యమని పేర్కొన్నారు. వర్షాలు మరింత పెరిగే ముందు వంతెన నిర్మాణాన్ని ప్రారంభించకపోతే స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఇదే ప్రాంతంలో జరిగిన ఘోర ప్రమాదాల్లో ప్రాణనష్టం సంభవించిన విషయాన్ని గుర్తు చేస్తూ, అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.వచ్చే వారం రోజుల్లోగా నిర్మాణ పనులు ప్రారంభించేందుకు స్పష్టమైన చర్యలు కనిపించకపోతే ప్రజలతో కలిసి విస్తృత స్థాయి ఉద్యమానికి దిగుతామని హెచ్చరించారు.
అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి, వంతెన నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం



హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) నకిరేకల్
ఈరోజు నకిరేకల్ ఎస్.ఎఫ్ గార్డెన్స్ లో చందుపట్ల గ్రామ బి.ఆర్.ఎస్ నాయకుడు గాదె. రాజు -ప్రశాంతి దంపతుల అమ్మాయి. అబ్బాయి జాస్మిన్ రోమన్ పాల్ ల పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం లో పాల్గొని చిన్నారుల కు ఆశీస్సులు అందజేసిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో నలగాటి ప్రసన్న రాజ్ నాయకులు మాచర్ల సుధాకర్, ఏడుకొండలు, శంకర్ వెంకటాద్రి మరియు చింతమళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతకు హెల్ప్‌లైన్‌లే అండ..

## అవగాహన బోర్డును ఆవిష్కరించిన కలెక్టర్

## బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం.

## విద్యార్థుల ప్రోత్సాహానికి ప్రత్యేక బహుమతులు

## రంగారెడ్డి జిల్లాలో హెల్ప్‌లైన్ సేవలపై విస్తృత ప్రచారం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 22:-
రంగారెడ్డి జిల్లాలో మహిళలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులు మరియు ఇతర వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉన్న అత్యవసర సహాయ సేవల వివరాలను ప్రజలకు చేరవేసే కార్యక్రమాన్ని జిల్లా పరిపాలన చేపట్టింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ప్రత్యేక సమాచార ప్రదర్శన బోర్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ, చిన్నారుల సంక్షేమం, అత్యవసర సహాయం, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల వ్యసన విముక్తి, దివ్యాంగుల సేవలు, ట్రాన్స్‌జెండర్ సంక్షేమం, వృద్ధుల సహాయానికి సంబంధించిన వివిధ టోల్‌ఫ్రీ నంబర్ల వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరాన్ని అధికారులు ప్రస్తావించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలు, హాస్టళ్లు, మున్సిపల్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ల వద్ద ఈ సమాచారాన్ని ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు. అలాగే బాల్య వివాహాల నివారణ లక్ష్యంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అందించేందుకు సిద్ధం చేసిన ప్రత్యేక గుర్తింపు బహుమతులను కలెక్టర్ పరిశీలించి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాల్య వివాహాల వంటి సామాజిక సమస్యలను అరికట్టడంలో ప్రతి పౌరుడు బాధ్యత వహించాలని, ఎక్కడైనా అలాంటి ఘటనల సమాచారం తెలిసిన వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. బాలికల విద్య, భద్రత, స్వావలంబనకు సమాజం నుంచి మరింత ప్రోత్సాహం అవసరమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్మయి, జిల్లా సంక్షేమ అధికారి శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి పి. సురేష్ మోహన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల వినతుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ నారాయణ రెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 22:-





రంగారెడ్డి జిల్లా: ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ప్రతి అభ్యర్థనను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, సంబంధిత శాఖలు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా చర్యలు తీసుకోవడం అధికారుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత వ్యవధిలో పరిష్కారం అందించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ వారపు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో మొత్తం 105 వినతులు అందాయి. వాటిలో భూ సంబంధిత అంశాలకు చెందినవి 36 ఉండగా, మిగతా 69 దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించినవిగా నమోదయ్యాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి అనంత రెడ్డి, పలు శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫీజుల భారం భరించలేక తల్లిదండ్రుల ఆవేదన.. హెచ్ఆర్‌డీ పాఠశాలపై అధికారులకు ఫిర్యాదు

## విద్య పేరుతో అధిక వసూళ్లు చేస్తున్నారంటూ ఆరోపణలు.. చర్యలు తీసుకోవాలని ఆర్డీఓను ఆశ్రయించిన పేరెంట్స్

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 22:-







ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని సీతారాంపేట ప్రాంతంలో ఉన్న హెచ్‌ఆర్‌డీ ప్రైవేట్ విద్యాసంస్థ యాజమాన్యంపై పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణ తీరుతో కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొంటూ ఇబ్రహీంపట్నం ఆర్డీఓ ఎర్ర శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యా సంవత్సరానికి సంబంధించి ట్యూషన్ ఫీజులను తరచూ పెంచుతూ తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా వివిధ కార్యక్రమాలు, ప్రత్యేక శిక్షణలు, క్రీడా కార్యకలాపాల పేర్లతో వేర్వేరు చార్జీలు వసూలు చేస్తున్నప్పటికీ, వాటికి అనుగుణంగా అవసరమైన సౌకర్యాలు కల్పించడం లేదని తెలిపారు. త్రైమాసిక పరీక్షల సమయంలో పూర్తి ఫీజులు చెల్లించిన విద్యార్థులకే హాల్ టికెట్లు అందజేస్తామంటూ ఒత్తిడి తీసుకువస్తున్నారని, దీని వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. కరాటే, క్రీడా శిక్షణల కోసం ప్రత్యేకంగా రుసుములు తీసుకున్నప్పటికీ, వాటికి సంబంధించిన పరికరాలు లేదా దుస్తులు అందించడం లేదని వాపోయారు. పాఠ్యపుస్తకాల కోసం ముందుగానే నగదు సేకరించినప్పటికీ, తరగతులు ప్రారంభమైన తర్వాత కూడా పుస్తకాల పంపిణీలో జాప్యం జరుగుతోందని తెలిపారు. అనుభవం, అర్హతలపై సందేహాలు ఉన్న ఉపాధ్యాయులతోనే బోధన కొనసాగుతోందని ఆరోపించారు.పాఠశాలలో పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేయాలని రెండేళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ యాజమాన్యం స్పందించలేదని, తమ అభ్యర్థనలను పట్టించుకోవడం లేదని అన్నారు. సమస్యలపై ప్రశ్నిస్తే "ఇష్టం ఉంటే చదివించండి, లేకుంటే వేరే పాఠశాలకు మార్చండి" అనే ధోరణిలో సమాధానాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
విద్యా సంవత్సరం ప్రారంభమైన అనంతరం ఇలాంటి పరిస్థితులు ఎదురవడంతో పిల్లల భవిష్యత్తుపై ఆందోళన పెరిగిందని, సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే స్థానిక విద్యాశాఖ అధికారుల వైఖరిపైనా సందేహాలు వ్యక్తం చేస్తూ సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

# నందివనపర్తిలో శ్రీ వాసవి డెవలపర్స్ భూమి పూజ.

## . ముఖ్య అతిథిగా సిహెచ్ యాదయ్య

## మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య




( హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్22:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో శ్రీ వాసవి డెవలపర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీ వాసవి డెవలపర్స్ ఎండీ రాంబాబు సిహెచ్ యాదయ్యని శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రాజెక్టు అభివృద్ధి,గ్రామ ప్రగతి మరియు ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనపై చర్చించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,సంస్థ ప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆలూరు–దుద్దాగు రోడ్డు సమస్య ను పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి పత్రం

## – జిల్లా కలెక్టర్ సానుకూల స్పందన





హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి చేవెళ్లే జూన్ 22
ఆలూరు గ్రామానికి పెద్ద సమస్యగా ఉన్నటువంటి ఆలూరు గేట్ నుండి దుద్దాగు గేట్ వరకు ఉన్న రోడ్డు సమస్యను తొందరగా పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సార్ గారికి సమస్యను వివరిస్తూ లిఖిత పూర్వకంగా ఆలూరు గ్రామ సర్పంచ్ కౌలంపేట భాగ్యశేఖర్ గౌడ్ గారు వ్రాసి ఇవ్వడం జరిగింది.రోడ్డు గుంతలుగా ఉండడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని సర్పంచ్, గ్రామస్తులు కలెక్టర్ కి వివరించారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

# అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదు కాప్రా తహసీల్దార్ మతిన్.



హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 22
జవహర్ నగర్ సర్కారు భూముల్లో అక్రమంగా నిర్మాణలు జరిగాయనే సమాచారం మేరకు కాప్రా తహసీల్దార్ మతిన్ ఆదేశాల మేరకు సోమవారం గిర్ధావర్ సత్యానారాయణ సమక్షంలో పలు కట్టడాలను కూల్చివేతలు చేపట్టారు.బాలాజీ నగర్,వికలాంగుల కాలనీ లో జేసీబీ సాయంతో కూల్చి నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మతిన్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో కట్టడాలు చేపట్టరాదని కబ్జాదారులను హెచ్చరించారు.అక్రమ నిర్మాణాలపై మీడియా మాధ్యమాల ద్వారా వచ్చిన ఫిర్యాదుల మేరకు కూల్చివేతల నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in


# నా కెరీర్‌కు థియేటరే పునాది..

## నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే కారణం అదే : విజయ్ దేవరకొండ

ప్రముఖ టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ తన నటన ప్రస్థానం గురించి, కెరీర్ తొలినాళ్లలోని అనుభవాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నటనపై తనలో ఆసక్తిని పెంచడంలో, తనను తాను నటుడిగా తీర్చిదిద్దుకోవడంలో థియేటర్ (రంగస్థలం) కీలక పాత్ర పోషించిందని ఆయన వెల్లడించారు. తన కెరీర్‌కు థియేటర్ అనుభవమే బలమైన పునాది వేసిందని స్పష్టం చేశారు.తన ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ విజయ్ మాట్లాడుతూ.. "కెరీర్ ప్రారంభంలో ఫలానా ప్రాజెక్ట్ చేయాలని ఎంచుకునే అవకాశం నాకు లేదు. ఏ పని దొరికినా, ఏ వేదిక దొరికినా దాన్ని సద్వినియోగం చేసుకోవాలనే తపన మాత్రమే ఉండేది. నా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, నా ప్రతిభను ప్రజలకు చూపించడానికి ఏదో ఒక అవకాశం కావాలి అనుకునేవాడిని" అని వివరించారు. చిన్న వయసులోనే తనలోని శక్తిని సరైన మార్గంలో



పెట్టేందుకు రంగస్థలం ఎంతగానో దోహదపడిందని విజయ్ తెలిపారు. నటుడిగా, వ్యక్తిగా తనను తీర్చిదిద్దడంలో థియేటర్ పాత్ర ఎంతో ఉందని అన్నారు. థియేటర్ మనలోని బంధనాలను తెంచి, మనకు స్వేచ్ఛను ఇస్తుందని, నటుడిగా పూర్తిగా విముక్తి కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఇక, విజయ్ కెరీర్ విషయానికొస్తే.. ప్రస్తుతం ఆయన పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తన భార్య, నటి రష్మిక మందన్నతో కలిసి 'రణబాలి' అనే పీరియాడిక్ డ్రామాలో నటిస్తున్నారు. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న మూడో చిత్రమిది. వివాహం తర్వాత వీరిద్దరూ కలిసి స్క్రీన్ షేర్ చేసుకోనుండటం ఇదే తొలిసారి కావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. 1850ల నాటి వాస్తవ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. చరిత్ర పుస్తకాల్లోకి ఎక్కని, బ్రిటిష్ వారు తప్పుగా చిత్రీకరించారని ఆరోపణలున్న కొన్ని ఘటనలను ఈ సినిమా వెలుగులోకి తీసుకురానుందని సమాచారం. ఈ చిత్రంతో పాటు 'రౌడీ జనార్దన', 'ఎణ × శౌర్యువ్ (వర్కింగ్ టైటిల్)' అనే మరో రెండు ప్రాజెక్టులు కూడా విజయ్ చేతిలో ఉన్నాయి.

# తన సినిమా ఆలస్యం కావడంపై సాయి దుర్గా తేజ్ క్లారిటీ

మెగా హీరో సాయి దుర్గా తేజ్ నటిస్తున్న పాన్-ఇండియా పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'సంబరాల ఏటిగట్టు' చుట్టూ టాలీవుడ్‌లో గత కొన్ని రోజులుగా రకరకాల రూమర్స్ నడుస్తున్నాయి. షూటింగ్ స్టార్ట్ అయి చాలా రోజులు కావడం, గ్లింప్స్ మినహా ఎలాంటి అప్‌డేట్స్ లేకపోవడంతో ఈ సినిమాపై రకరకాల పుకార్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రాజెక్ట్ వాయిదాలపై వస్తున్న పుకార్లకు సాయి దుర్గా తేజ్ తాజాగా ఒక ఈవెంట్‌లో ఫుల్ క్లారిటీ ఇచ్చారు. రోహిత్ కేపీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ చిత్రాన్ని 'హనుమాన్' ఫేమ్ నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తుండగా.. జగపతి బాబు, సాయి కుమార్, శ్రీకాంత్ వంటి భారీ తారాగణం కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా.. 1980ల నాటి రాయలసీమ గ్రామీణ నేపథ్యంలో, అణచివేతకు గురయ్యే గిరిజనుల కోసం ఎదురుతిరిగే 'బాలి' అనే పవర్‌ఫుల్ గిరిజన నాయకుడి కథాంశంతో వస్తోంది.సినిమా ఆలస్యంపై తేజ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రేక్షకులు ఓటీటీల వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నో విభిన్నమైన సినిమాలు, వెబ్‌సిరీస్‌లను విరివిగా చూస్తున్నారని గుర్తుచేశారు. రకరకాల జానర్లలో వస్తున్న సరికొత్త కంటెంట్‌ను ఫాలో అవ్వడం వల్ల, ఆడియన్స్‌కు సినిమా మేకింగ్, కథలపై ఎంతో నాలెడ్జ్ పెరిగిందని, వారి ఆలోచనా విధానంలో చాలా మార్పులు వచ్చాయని చెప్పారు. ప్రేక్షకులకు ఉన్న ఈ నాలెడ్జ్ వల్లే, ఇప్పుడు తన సినిమాల విషయంలో తాను చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తేజ్ వెల్లడించారు. పాతకాలపు రొటీన్ కథలను ఇప్పుడు జనాలు అస్సలు ఆదరించడం లేదని, వారిని మెప్పించాలంటే కథల



ఎంపిక, మేకింగ్‌లో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించక తప్పదన్నారు. కేవలం సినిమాలు చేయాలనే తొందరతో కాకుండా, ఒక సరికొత్త థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలనే ఉద్దేశంతోనే 'సంబరాల ఏటిగట్టు' విషయంలో లేట్ అయినా సరే.. పక్కా కంటెంట్‌తోనే వస్తానని స్పష్టం చేశారు.

# గోల్డెన్ డ్రెస్‌లో నేహా శెట్టి మెరుపులు.. 'రాధికా' అందాలకు నెటిజన్లు ఫిదా!

టాలీవుడ్‌లో డీజే టిల్లు సినిమాతో 'రాధికా'గా మెరిసిన నేహా శెట్టి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో ప్రత్యేక గుర్తింపు పొందింది. తన సహజమైన నాజూకు అందం, మాయచేసే చూపులతో టాలీవుడ్‌లో ఈ ముద్దుగుమ్మ క్రేజీ గుర్తింపు తెచ్చుకుంది. సినిమాలతోనే కాదు, అప్పుడప్పుడు సోషల్ మీడియాలో అదిరిపోయే ఫోటోషూట్స్‌తో నెటిజన్లకు ఫుల్ విజువల్ ట్రీట్ ఇస్తుంటుంది. తాజాగా నేహా షేర్ చేసిన కొన్ని గ్లామరస్ ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఆ ముచ్చట్లేంటో చూసేద్దాం రండి. నేహా శెట్టి తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తే ఎవరైనా సరే వావ్ అనాల్సిందే. ఆమె గోల్డ్ కలర్‌లో మెరిసిపోయే ఒక అదిరిపోయే 'షిమ్మరీ నిట్టెడ్ మ్యాక్సీ డ్రెస్' వేసుకుంది. ఇక ఈ అవుట్‌ఫిట్ ఆమె స్లిమ్ బాడీకి పర్ఫెక్ట్‌గా సెట్ అయింది. ఇక బంగారు వర్ణంలో మెరిసిపోతున్న ఈ డ్రెస్‌లో నేహా ఒక దేవకన్యలా కనిపిస్తోందంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. హాట్ లుక్‌తో అదరగొట్టిన రాధికా: ఈ డ్రెస్ స్టైల్ విషయానికి వస్తే.. డీప్ వీ-నెక్ లైన్ మరియు స్లీవ్‌లెస్ డిజైన్‌తో చాలా బోల్డ్‌గా, స్టైలిష్‌గా ఉంది. ఇక తన పర్ఫెక్ట్ గ్లామర్‌ను ఎలివేట్ చేస్తూ నేహా ఇచ్చిన పోజులు కుర్రాళ్లకు పిచ్చెక్కించేలా ఉన్నాయి. మోడ్రన్ లుక్‌లోనూ తనదైన సహజమైన మెరుపుతో నేహా అందరినీ కట్టిపడేసింది. ాూంజవతీఅంవవవత్ చూపు తిప్పుకోనివ్వని చిరునవ్వు: నేహా శెట్టి అందానికి ప్రధాన ఆకర్షణ ఆమె ముఖంలో ఉండే పవిత్రమైన చిరునవ్వు, పదునైన కళ్ళు. ఈ ఫోటోషూట్‌లో కూడా ఆమె తన కళ్లతోనే మ్యాజిక్ చేసింది. ఇక మినిమల్ మేకప్, సింపుల్ హెయిర్ స్టైల్‌తో కేవలం తన కిల్లింగ్ ఎక్స్‌ప్రెషన్స్‌తోనే ఫోటోలకు ప్రాణం పోసింది. అందుకే ఈ ఫోటోలు పెట్టిన కొద్దిసేపట్లోనే లక్షల్లో లైకులు వచ్చాయి. కెరీర్‌లో ఫుల్ జోష్: 'డీజే టిల్లు' బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత నేహా శెట్టికి టాలీవుడ్‌లో వరుస ఆఫర్లు క్యూ కడుతున్నాయి. కేవలం గ్లామర్ రోల్స్ మాత్రమే కాకుండా, నటనకు స్కోప్ ఉన్న పాత్రలను ఎంచుకుంటూ దూసుకుపోతోంది. కమర్షియల్ సినిమాల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకున్న ఈ బ్యూటీ, రాబోయే ప్రాజెక్టులతో మరిన్ని విజయాలు అందుకోవాలని చూస్తోంది. స్టైల్ ఐకాన్‌గా మారుతూ రోజురోజుకూ తన ఫ్యాన్ బేస్‌ను పెంచుకుంటున్న నేహా శెట్టి, ఈ లేటెస్ట్ గోల్డెన్ లుక్‌తో సోషల్ మీడియాను పూర్తిగా తన వైపు తిప్పేసుకుంది. ఇక గ్లామర్, యాక్టింగ్ కలబోసిన ఈ సుందరి భవిష్యత్తులో టాలీవుడ్‌లో మరిన్ని క్రేజీ రికార్డులు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.



## సీఎం విజయ్ కు శుభాకాంక్షలు తెలిపిన కమల్ హాసన్



నేడు తమిళనాడు సీఎం, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే విశ్వనాయకుడు కమల్ హాసన్ ఆయనకు ఎక్స్ (ట్విటర్) వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజును పురస్కరించుకుని కమల్ హాసన్ స్పందిస్తూ... "లక్షలాది మంది ప్రజల హృదయాలను గెలుచుకున్న నా ప్రియ సోదరుడు, ముఖ్యమంత్రి విజయ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు" అంటూ ట్వీట్ చేశారు. మరోవైపు, గతేడాది 'థగ్ లైఫ్'తో మెప్పించిన కమల్ హాసన్... ప్రస్తుతం టాలీవుడ్ విజువల్ వండర్ 'కల్కి 2' షూటింగ్‌తో ఫుల్ బిజీగా ఉన్నారు. పార్ట్-1 ముగింపులో సుప్రీం యాస్కిన్‌గా కమల్ చూపించిన విశ్వరూపానికి కొనసాగింపుగా పార్ట్-2 లో ఆయన క్యారెక్టర్ నెక్స్ట్ లెవెల్‌లో ఉండబోతోంది.ఇంకోవైపు, ఇండస్ట్రీలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మైండ్ బ్లోయింగ్ కాంబో ఎట్టకేలకు సెట్ అయింది. సూపర్ స్టార్ రజనీకాంత్, కమల్ హాసన్ కలిసి ఒకే ఫ్రేమ్‌లో కనిపించబోతున్నారు. జైలర్ ఫేమ్ నెల్సన్ దిలీప్‌కుమార్ డైరెక్షన్‌లో రాబోతున్న ఈ మెగా మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌పై అప్పుడే అంచనాలు ఆకాశాన్ని తాకాయి.

## నేను చూడగలిగే, వినగలిగే, మాట్లాడగలిగే, తాకగలిగే ఏకైక దేవుడు మా నాన్నే: అల్లు అర్జున్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన తండ్రి, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌ను ఉద్దేశించి చేసిన ఓ భావోద్వేగ పోస్ట్ అందరి హృదయాలను హత్తుకుంటోంది. ఫాదర్స్ డే సందర్భంగా ఆదివారం ఆయన తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో తన తండ్రితో ఉన్న మధుర క్షణాల వీడియోను పంచుకున్నారు."మా నాన్నే నాకు దేవుడు. నేను చూడగలిగే, వినగలిగే, మాట్లాడగలిగే, తాకగలిగే ఏకైక దేవుడు ఆయనే. నాకు ఈ జీవితంలో దాదాపు అన్నీ ఇచ్చింది ఆయనే. మా నాన్నకు, ప్రపంచంలోని ప్రతి తండ్రికి ఫాదర్స్ డే శుభాకాంక్షలు" అని అల్లు అర్జున్ రాసుకొచ్చారు. అయాన్, అర్హా అనే ఇద్దరు పిల్లలకు తండ్రి అయిన అల్లు అర్జున్, తన తండ్రిపై చూపిన ఈ ప్రేమ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఇక సినిమాల విషయానికొస్తే, అల్లు అర్జున్ ప్రస్తుతం పలు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ప్రముఖ దర్శకుడు అట్లీతో కలిసి చేస్తున్న సినిమాకు 'రాకా' అనే టైటిల్ ఖరారు చేశారు. ఇందులో బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌లో గుండుతో, సీరియస్ లుక్ తో ఉన్న అల్లు అర్జున్ క్లోజప్ ఆసక్తిని రేకెత్తించింది.దీంతో పాటు, లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'ూూ23' అనే వర్కింగ్ టైటిల్‌తో ఓ సినిమా చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'పుష్ప' ఫ్రాంచైజీలోని మూడో భాగంలో కూడా పుష్పరాజ్‌గా ఆయన సందడి చేయనున్నారు.

## నా గొంతు బాలేదా?.. నాగ్ అశ్విన్‌తో ప్రభాస్ ఫన్నీ చాట్



రెబల్ స్టార్ ప్రభాస్, దర్శకుడు నాగ్ అశ్విన్ మధ్య జరిగిన ఓ సరదా సంభాషణ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు గౌరవార్థం రూపొందిన 'సింగ్ గీతం' ప్రాజెక్ట్ ప్రమోషన్స్‌లో భాగంగా వీరిద్దరూ ముచ్చటించారు. ఈ సందర్భంగా, 'సింగ్ గీతం'లో తనను ఎందుకు తీసుకోలేదని నాగ్ అశ్విన్‌ను ప్రభాస్ సరదాగా ప్రశ్నించడం అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.'సింగ్ గీతం' లో నన్ను ఎందుకు చేర్చుకోలేదు? నా గొంతు ఏమైనా బాగోలేదా? నేను పాడలేనని అనుకుంటున్నావా? నేను తగినన్ని ప్రయోగాలు చేయలేదా?" అంటూ ప్రభాస్ తనదైన శైలిలో చమత్కరించారు. ఈ సరదా సంభాషణకు సంబంధించిన వీడియో క్లిప్ యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తోంది. వీరిద్దరి మధ్య ఉన్న స్నేహపూర్వక అనుబంధాన్ని చూసి అభిమానులు మురిసిపోతున్నారు.వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై నాగ్ అశ్విన్ నిర్మించిన 'సింగ్ గీతం' ఒక మ్యూజికల్ ఫాంటసీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కింది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ చిత్రం, జూన్ నెలలో థియేటర్లలో విడుదలైంది. కొత్త నటీనటులతో పాటు పలువురు అనుభవజ్ఞులైన తారలు ఇందులో నటించారు.ఇటీవల నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ' వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రంలో నటించిన ప్రభాస్, ఇప్పుడు ఆయన నిర్మాణంలో వచ్చిన సినిమాను ప్రమోట్ చేయడం విశేషం. ఇప్పటికే సానుకూల స్పందనతో నడుస్తున్న ఈ చిత్రానికి ప్రభాస్ ప్రచారం మరింత ఊపునిచ్చింది.

